www.aksharadarbar.com

శుక్రవారం 19, ఏప్రిల్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :67 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

బయ్యారం

ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదు

- బీజేపీ విభజన హామీలు నెరవేర్చలేదు..
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ప్రధాని ఉత్తరాదికి తరలించారని విమర్శ
- పదేళ్లు కాంగ్రెసే అధికారంలో ఉంటుందని స్పష్టం
- మహబూబాబాద్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా

02

ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం చాలా అవసరమని, ఈ దఫా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం, రాష్ట్రానికి ప్రకటించిన హామీలను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని ప్రధాని ఉత్తరాదికి తరలించుకుపోయారని ఆయన ధ్వజమెత్తారు.

– అక్షర దర్బార్, మహబూబాబాద్

కృష్ణార్పణం

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు

02

- అర్హులను పక్కన పెట్టి అనర్హులకు ఉద్యోగావకాశం
- చైల్డ్ హెల్ప్ లైన్ విభాగంలో సూపర్ వైజర్ నియామకంపై ఫిర్యాదులు
- స్వప్రయోజనాల కోసం చక్రం తిప్పిన కొందరు ఉద్యోగులు
- సెలక్షన్ కమిటీని తప్పుదారి పట్టించిన వైనం

ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన జరిగే ఉద్యోగ నియామకాల్లో అధికారులు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. స్వప్రయోజనాల కోసం సెలక్షన్ కమిటీని తప్పుదారి పట్టిస్తున్నారు. అభ్యర్థుల్లో అర్హులను పక్కనపెట్టి తమతో అవగాహన కుదుర్చుకున్న అనర్హులకు ఉద్యోగ నియామకాల్లో అవకాశం కల్పిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఫలితంగా ఆర్థికంగా బెనిఫిట్ పొందుతున్నారు. కొద్ది నెలల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇదే జరిగింది. తాజాగా వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ కార్యాలయంలోనూ ఇలాంటిదే చోటు చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహిళ శిశు సంక్షేమ శాఖలో బాలల సంక్షేమం కోసం 24 గంటలు ఆపదలో ఉన్న పిల్లలను సంరక్షించడానికి చైల్డ్ హెల్ప్ లైన్ ను ప్రభుత్వం నెలకొల్పింది. కొద్ది నెలల క్రితం వరంగల్ జిల్లాకు చెందిన చైల్డ్ హెల్ప్ లైన్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన కొందరు ఉద్యోగుల నియామకానికి నోటిఫికేషన్ వెలువడింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలను పరిశీలించి సెలక్షన్ కమిటీ నియామకాలు జరిపింది. సూపర్ వైజర్ గా నియామకమైన ఓ ఉద్యోగి తప్పుకోవడంతో ఇక్కడ సూపర్ వైజర్ పోస్ట్ ఖాళీ ఏర్పడింది. ఈ ఖాళీ స్థానం భర్తీ చేయడం కోసం ఇటీవల నియామకాలు జరిగిన సమయంలో ఇదే పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో ఒకరిని ఎంపిక చేయడంలో అక్రమాలు జరిగినట్లు తెలిసింది. అర్హులకు గాకుండా అనర్హుల్లో ఒకరికి ఈ సూపర్ వైజర్ పోస్టు దక్కడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

రెండో రోజు నామినేషన్ల జోరు

4

- ఉమ్మడి జిల్లాలో ఏడుగురు నామినేషన్లు
- మానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ నామినేషన్

నడికూడలో మద్యం సిండికేట్ దందా..

- ఇష్టారాజ్యంగా ధరల పెంపు
- ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

4

కేసీఆర్ బస్సు యాత్రకు సన్నాహాలు

3

22 నుంచి తెలంగాణ వ్యాప్తంగా యాత్ర

జువైనల్ హోంకు మైనర్లు

- పోలీసుల తనిఖీల్లో వాహనాలతో పట్టుబడిన 15 మంది
- మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలే : ట్రాఫిక్ ఏసీపీ

2

కడియం కావ్య గెలుపు ఖాయం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా కడియం కావ్య గెలుపు ఖాయమైందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రంతో పాటు గొల్లపల్లెకు చెందిన బీఆర్ఎస్, బీజేపీకి చెందిన 30 మంది నాయకులు నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఎప్పుడో ఖాయమైందని, భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, మండల యూత్

కాంగ్రెస్ లో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, ఓబీసీ జిల్లా కన్వీనర్ బొమ్మ చంద్రమౌళి, నాయకులు నారగాని కుమారస్వామి, ముదిరాజ్ సొసైటీ చైర్మన్ తాళ్ల శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ దే విజయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు
- జనజాగరణ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అక్షర దర్బార్, నర్సంపేట : మానుకోట ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మహబూబాబాద్ లో నిర్వహించిన జనజాగరణ సభకు నర్సంపేట నియోజకవర్గం నుంచి తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్ర

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న రవీందర్ రావు

మంలో కాంగ్రెస్ నాయకులు దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు అఖిల్, కటారి ఉత్తమ్ కుమార్, ఒర్సు సాంబయ్య, వెంకన్న, సారంగం గౌడ్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ ఇంటింటి ప్రచారం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, తొట్ల స్వామి, గోపాల అర్జున్ ఇంటింటా బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మూడోసారి దేశ ప్రధానిగా మోడీని ప్రజలు చూడబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాంపల్లి కుమార్, ఓబీసీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్, హరీష్, సంతోష్, సారంగపాణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బస్సు యాత్రకు సన్నాహాలు

- 22 నుంచి తెలంగాణ వ్యాప్తంగా యాత్ర
- అనుమతుల కోసం ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన వాసుదేవ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: నెల 22 నుంచి మే 10 వరకు తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ బస్సు యాత్ర అనుమతిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ను బీఆర్ఎస్ నాయకులు కే.వాసుదేవ రెడ్డి శుక్రవారం కలిశారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్కు వాసుదేవ రెడ్డి అందజేశారు. ఈ నేపథ్యంలో యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

పూజలు చేస్తున్న వేద పండితులు, పాల్గొన్న గ్రామస్తులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల ఆంజనేయ శివాలయంలో గణపతి, పార్వతి, శివుడు, సూర్యభగవానుడు, విష్ణుమూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన హోమం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, ఖానాపురం: ఖానాపూర్ మండలానికి చెందిన పొనుగోటి శ్రీనివాస్–ప్రేమలత దంపతుల కూతురు ప్రవీణ్ రావు–దివ్య, నల్లబెల్లి మండల బోల్లోనిపల్లి ఉప సర్పంచ్ మోత్కూరి పద్మ– కుమారస్వామి దంపతుల కూతురు ఆదృశ్రీ–రామకృష్ణ వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యద్ద జగన్మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను నమోదు చేయాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా నమోదు చేయాలని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ధీరజ్ సింగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా ఎన్నికల నిర్వహణకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రచారాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద బ్యాంక్ ఖాతాలపై నిఘా

ధీరజ్ సింగాకు పుష్పగుచ్ఛం ఇస్తున్న కలెక్టర్

ఉంచామని తెలిపారు. వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా మాట్లాడుతూ ఎన్నికల బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎంసీఎంసీ ద్వారా చెల్లింపు వార్తలు (పెయిడ్ న్యూస్) ప్రకటనలకు, కరపత్రాలు, పోస్టర్లు తదితర ప్రచార సామాగ్రి యొక్క వ్యయాలను నమోదు చేయాలన్నారు.

లారీ,కారు ఢీ..

ఒకరికి తీవ్ర గాయాలు

అక్షర దర్బార్ మల్హర్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన ఘటన మండలంలోని కొయ్యూర్–కాటారం ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కాటారం నుంచి మంథని వైపు వెళ్తున్న కారును, మంథని నుంచి భూపాలపల్లి వైపు వస్తున్న లారీ కొయ్యూరు సమీపంలో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం నుజ్జునుజ్జు కాగా, డ్రైవర్ రాజు తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

కారులో ఇరుక్కున్న డ్రైవర్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, స్వతంత్ర అభ్యర్థులు

రెండో రోజు నామినేషన్ల జోరు

- ఉమ్మడి జిల్లాలో ఏడుగురు నామినేషన్లు
- మానుకోట నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ నామినేషన్

అక్షర దర్బార్, వరంగల్ / మహబూబాబాద్: పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల దాఖలు పర్వం కొనసాగుతోంది. రెండో రోజు శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు లోక్ సభ స్థానాల నుంచి ఏడుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ అభ్యర్థిగా నేనా ప్రేమ్ రెడ్డి రిపిక, స్వతంత్ర అభ్యర్థిగా పేరంబుదూరి కృష్ణసాగర్, బీఎస్పీ అభ్యర్థిగా పంజా కల్పన తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు అందజేశారు. వీరిలో ప్రేమ్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా కూడా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు ఈ స్థానం నుంచి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల సంఖ్య ఆరుకు చేరింది. మహబూబాబాద్ లోక్ సభ స్థానం నుంచి శుక్రవారం నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్, స్వతంత్ర అభ్యర్థులుగా పాల్వంచ దుర్గ(మణుగూరు), బోడ అనిల్ నాయక్ (ఇటుకాలపల్లి), జాటోతు రఘు నాయక్ (ముదిగొండ) తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు అందజేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. తొలి రోజు గురువారం ఒకరు నామినేషన్ దాఖలు చేయగా మొత్తం మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి మొత్తం ఐదుగురు నామినేషన్లను దాఖలు చేశారు.

వరంగల్ పార్లమెంట్ స్థానంలో నామినేషన్ వేస్తున్న స్వతంత్ర అభ్యర్థులు

నడికూడలో మద్యం సిండికేట్ దందా..

- ఇష్టారాజ్యంగా ధరల పెంపు
- ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు
- వైన్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

అక్షర దర్బార్, పరకాల : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి నడికూడ మండల కేంద్రంలో మద్యం షాప్ యజమానులు యథేచ్ఛగా సిండికేట్ దందా నిర్వహిస్తున్నారని నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి క్వార్టర్ సీసాపై రూ.20 నుంచి రూ.30 అదనంగా వసూల్ చేస్తున్నారని మండిపడ్డారు. వైన్ షాప్ పక్కకే సిండికేట్ కౌంటర్ ఏర్పాటు చేశారని, ఇదేంటని ప్రశ్నిస్తే మనుషులతో బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. అధికారుల ప్రోత్సాహంతోనే సిండికేట్ నడుపుతున్నాం. అంతా మా ఇష్టం.. ఏం చేసుకుంటారో చేసుకోండి.. అని బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మాకు ఎన్నికల కోడ్ చెల్లదు. ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోండని హెచ్చరిస్తున్నారని, వీరికి ఎక్సైజ్ అధికారులు సైతం వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల నియమావళిని పట్టించుకోని వైన్ షాప్ నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కూరగాయల మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా విజయ్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : పరకాల కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా కుక్కల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కేత, ప్రధాన కార్యదర్శి శశిరేఖ, మంద సునీత, కుక్కల రమేష్, కక్కు రాజు, మొలుగూరి స్వాతి, నేరెళ్ల స్వరూప, కుక్కల శ్రీధర్, ఏకు రఘుపతి, ఏకు కృష్ణ, గుంటుక నాగరాజు, బొట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల విజయ్ కుమార్

జువెనైల్ హోంకు

15 మంది మైనర్లు

- పోలీసుల తనిఖీల్లో వాహనాలతో పట్టుబడిన మైనర్లు
- మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలే : ట్రాఫిక్ ఏసీపీ

డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

అక్షర దర్బార్, హనుమకొండ : ఎలాంటి లైసెన్స్ లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 15మంది మైనర్లను ఒక రోజు జువెనైల్ హోంకు తరలించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఎలాంటి లైసెన్సులు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 38 మంది మైనర్లను గుర్తించి న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా 15 మంది మైనర్లను ఒక రోజు జువెనైల్ హోంకు తరలించాల్సిందిగా న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. మరికొంత మందికి జరిమానాలు విధించారు. ఏడాది కాలంగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఇప్పటి వరకు 113 మంది మైనర్లను జువనైల్ హోంకు తరలించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికైనా వాహనదారులు తమ పిల్లల యోగక్షేమాలతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విభజన హామీలు

నెరవేర్చని బీజేపీ

- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఇవ్వలేదు
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఉత్తరాదికి తరలించారు
- పదేళ్లు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది
- మహబూబాబాద్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా

అక్షర దర్బార్, మహబూబాబాద్: ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం చాలా అవసరమని, ఈ దఫా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మహబూబాబాదులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. విభజన చట్టం ప్రకారం, రాష్ట్రానికి ప్రకటించిన హామీలను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

కాంగ్రెస్ కు కంచుకోట

మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోటేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి మద్దతు తీసుకున్నామని చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ ను ప్రజలు బండకేసి కొట్టారన్న ఆయన, రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీని కూడా గద్దె దించాలని కోరారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా ప్రధాని చూస్తూ కూర్చున్నారని ఆయన ధ్వజమెత్తారు. కుంభమేళా కోసం రూ.వేల కోట్లు ఖర్చు పెట్టుకుని మా మేడారం జాతరకు రూ.3 కోట్లు ఇచ్చే బీజేపీకి మేము ఓట్లు వేయాలా? ఇవాళ మోడీ, కేడీ ఒక్కటై, ప్రత్యక్షంగా కొట్లాడితే ఓట్లు రావని విరుచుకుపడ్డారు. కుమార్తె బెయిల్ కోసం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

పదేళ్లు కాంగ్రెసే

పదేళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. కుమార్తె కవిత బెయిల్ కోసం మోడీతో కేసీఆర్ చేతులు కలిపారని విమర్శించారు. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మానుకోట వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవటానికి అల్లాటప్పాగా రాలేదని, పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని అన్నారు. సభలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

కృష్ణార్పణం..!

- ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు
- అర్హులను పక్కన పెట్టి అనర్హులకు ఉద్యోగ అవకాశం
- చైల్డ్ హెల్ప్ లైన్ విభాగంలో సూపర్ వైజర్ నియామకంపై ఫిర్యాదులు
- స్వప్రయోజనాల కోసం చక్రం తిప్పిన కొందరు ఉద్యోగులు
- సెలక్షన్ కమిటీని తప్పుదారి పట్టించిన వైనం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన జరిగే ఉద్యోగ నియామకాల్లో అధికారులు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. స్వప్రయోజనాల కోసం సెలక్షన్ కమిటీని తప్పుదారి పట్టిస్తున్నారు. అభ్యర్థుల్లో అర్హులను పక్కనపెట్టి తమతో అవగాహన కుదుర్చుకున్న అనర్హులకు ఉద్యోగ నియామకాల్లో అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో నిబంధనలను తోసిపుచ్చుతున్నారు. తద్వారా ఆర్థికంగా బెనిఫిట్ పొందుతున్నారు. కొద్ది నెలల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇదే జరిగింది. తాజాగా వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ కార్యాలయంలోనూ ఇలాంటిదే చోటు చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... మహిళ శిశు సంక్షేమ శాఖలో బాలల సంక్షేమం కోసం 24 గంటలు ఆపదలో ఉన్న పిల్లలను సంరక్షించడానికి చైల్డ్ హెల్ప్ లైన్ ను ప్రభుత్వం నెలకొల్పింది. కొద్ది నెలల క్రితం వరంగల్ జిల్లాకు చెందిన చైల్డ్ హెల్ప్ లైన్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన కొందరు ఉద్యోగుల నియామకానికి నోటిఫికేషన్ వెలువడింది. ఈ మేరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలను పరిశీలించి సెలక్షన్ కమిటీ నియామకాలు జరిపింది. ఈ క్రమంలో సూపర్ వైజర్ గా నియామకమైన ఓ ఉద్యోగి తప్పుకోవడంతో ఇక్కడ సూపర్ వైజర్ పోస్ట్ ఖాళీ ఏర్పడింది. ఈ ఖాళీ స్థానం భర్తీ చేయడం కోసం ఇటీవల నియామకాలు జరిగిన సమయంలో ఇదే పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో ఒకరిని ఎంపిక చేయడంలో అక్రమాలు జరిగినట్లు తెలిసింది. అర్హులకు గాకుండా అనర్హుల్లో ఒకరికి ఈ సూపర్ వైజర్ పోస్టు దక్కడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం.

ఏం జరిగిందంటే...

నిబంధనల ప్రకారం చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ పోస్టుకు డిగ్రీ పాసై, హెల్ప్ లైన్ అత్యవసర కేంద్రాలలో పనిచేసిన అనుభవం ఉన్న వారు అర్హులు. సూపర్ వైజర్ నియామకంలో వీరికే ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. వెయిటేజ్ మార్కులు కూడా అనుభవం ఉన్నవారికి ఇవ్వాలని నోటిఫికేషన్ వెల్లడిస్తుంది. అయితే ఇదే శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగం పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేసిన ఓ ఉద్యోగికి అధికారుల్లో కొందరు అడ్డదారిలో అక్రమంగా సూపర్ వైజర్ పోస్టును ఇప్పించినట్లు తెలిసింది. ప్రస్తుతం సూపర్ వైజర్ గా నియామకమైన అభ్యర్థి కొద్ది నెలల క్రితం ఇదే పోస్టు కోసం నోటిఫికేషన్ వెలువడిన సమయంలో ఇతర అభ్యర్థులతో పాటు దరఖాస్తు చేశారు. ఈయనకు ఇతర అభ్యర్థుల కంటే ఎక్కువగా వెయిటేజ్ మార్కులు 15 వేయటం అప్పట్లో చర్చనీయమైంది. అనూహ్యంగా సూపర్ వైజర్ పోస్ట్ ఖాళీ కాగానే ఇదే శాఖలో మరో స్థానంలో పనిచేసిన వ్యక్తి అనుభవం లేకపోయినప్పటికీ ఏకంగా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ గా ఎంపిక కావడం ఇతర అభ్యర్థులను విస్మయపరిచింది. ఈ శాఖలోని కొందరు ఉద్యోగులు ఈ విషయంలో చక్రం తిప్పి సెలక్షన్ కమిటీని తప్పుదోవ పట్టించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో డబ్బు చేతులు మారినట్లు సమాచారం. ఇప్పుడు సూపర్వైజర్ గా నియామకమైన అభ్యర్థి కంటే అన్నింటిలో ముందంజలో ఉన్న పలువురు అభ్యర్థులను అధికారులు పరిగణలోకి తీసుకోవడం విశేషం. ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపిస్తే ఇక్కడ జరిగిన అక్రమాల ఉదంతం బయటపడనుంది.